# 'వెండితెర వేదిక'లో వేటూరికి స్వరాక్షర నివాళి

టెక్సాస్: సినీగేయ రచయిత వేటూరి సుందరామ్మూర్తికి స్వరాక్షర నివాళి అర్పించడానికి ఉత్తర డల్లాస్ తెలుగు సినిమా ప్రియులు అయిదో 'వెండితెర వేదిక' సమావేశాన్ని నిర్వహించారు. రిచర్డ్సన్‌లోని ఫనేషియా థియేటర్‌లో జరిగిన కార్యక్రమానికి తోటకూర ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ వేటూరితో తనకున్న సాన్నిహిత్యాన్ని, 2005లో ఆయన్ని చేసిన ఇంటర్వ్యూ విశేషాలను సభికులతో పంచుకున్నారు. అనంతరం మద్దుకూరి విజయచంద్రహాస్ తన భావాలను, వేటూరి రచనా శైలి, విశిష్టతలను వివరించారు. కలపటపు రమేష్, మల్లవరపు అనంత్‌లు సప్తపది, అడవి రాముడు, గీతాంజలి చిత్రాలలోని వేటూరి పాటలను పాడి వినిపించారు. ఎమ్వీయల్ ప్రసాద్ వందన సమర్పణతో సభా కార్యక్రమం ముగిసింది.